క్లుప్తంగా

మానవత సేవలు అభినందనీయం



చలివేంద్రం ప్రారంభించిన తహసీల్దార్ లక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకుడు కాకర్లశ్రీను

గణపవరం : గణపవరం మండల మానవత ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కాకర్ల శ్రీను సహకారంతో స్థానిక మసీదు సెంటర్‌లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గురువారం తహసీల్దార్ పమ్మి లక్ష్మి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న మానవత సంస్థకు దాతలు సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు. సర్పంచ్ మూర అలంకారం, మానవత రీజియన్ చైర్మన్ కాకర్ల వినాయక, మండల అధ్యక్షుడు వంకాయల రామారావు, కార్యదర్శి బుద్దారపు పుల్లయ్య, రుద్రరాజు ఫౌండేషన్ చైర్మన్ ఆర్‌వీఎస్ రాజు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నంద్యాల రామలింగరాజు, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటి చంటి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శిక్షణ



భీమడోలులో స్పోకెన్ ఇంగ్లిష్‌పై శిక్షణ ఇస్తున్న పోలిశెట్టి వీరవెంకట సత్యనారాయణ

భీమడోలు : వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గురువారం భీమడోలు గ్రంథాలయంలో గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ విభాగాలపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఇంగ్లీషు నిపుణులు పోలిశెట్టి వీర వెంకట సత్యనారాయణ చిన్నారులకు స్పోకెన్ ఇంగ్లీషు, చెస్, క్యారమ్స్‌లపై తర్ఫీదు ఇవ్వగా యోగా నిపుణుడు భావనారుషి యోగాసనాలపై శిక్షణ అందించారు. గుండుగొలనులో గ్రంథపాలకురాలు జి.నాగమణి ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల లైబ్రేరియన్ దాసరి దుర్గా ప్రసాద్ చిన్నారులకు చిత్రలేఖనంపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో పూళ్ల గ్రంథపాలకుడు డీఎస్‌బీ అమర్‌నాథ్, యోగా ట్రైనర్ కుర్రెళ్ల కిషోర్, విద్యార్థులు పాల్గొన్నారు.

దెందులూరు : పోతునూరు గ్రంథాలయంలో గురువారం విద్యార్థులకు చెస్ పోటీలు నిర్వహించారు. అనంతరం అక్బర్, బీర్బల్ కథలు చెప్పారు. పత్రికలు, పుస్తకాలు చదవడంపై గ్రంథాలయాధికారి డీ.జాన్‌బాబు అవగాహన కల్పించారు.

వృద్ధురాలికి అండగా..



వృద్ధురాలి సమస్య వింటున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదవేగి : ఓ వృద్ధురాలికి సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి. వివరాల్లోకి వెళ్తే.. కొప్పులవారిగూడెంలో బుధవారం నిర్వహించిన గడపగడపకు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి వృద్ధురాలు మేక శిరేఖ పూరి గుడిసెను సందర్శించారు. కరెంట్ లేక చీకటిలో, ఉక్కపోతతో ఆమె పడుతున్న అవస్థను చూసి ఆయన చలించిపోయించారు. వెంటనే తన సొంత ఖర్చుతో ఆ పూరి గుడిసెకు విద్యుత్ కనెక్షన్ వేయించారు. లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. ఆమె బాగోగుల బాధ్యతను గ్రామ పెద్దలకు అప్పగించారు. ఇంకేం సహాయం కావాలని ఆమెను కోరగా సొంత కొడుకు కంటే ఎక్కువగా ఆదరించావు నాయనా అంటూ కృతజ్ఞతలు తెలిపింది.

మృతుడు.. చినకొట్టాడ వ్యక్తి

ఏలూరు టౌన్: ఏలూరు శివారు ఆశ్రం హాస్పిటల్ సెంటర్ సమీపంలో బస్‌షెల్టర్‌లో బుధవారం మృతిచెందిన గుర్తు తెలియని వ్యక్తి ఆచూకీ లభించింది. మృతుడి కైకలూరు మండలం చినకొట్టాడ గ్రామానికి చెందిన సైదు మాణిక్యాలరావు (55)గా గురువారం ఏలూరు చేరుకున్న బంధువులు గుర్తించారు. మృతుడు భీమడోలులోని తమ బంధువులను చూసేందుకు వెళ్లే నిమిత్తం ప్రయాణమై అనారోగ్యం కారణంగా ఆశ్రం ఆసుపత్రిలో వైద్యం చేయించుకుని, బస్‌షెల్టర్ వద్ద బస్సు కోసం ఎదురుచూస్తుండగా ఎండవేడిమితో తీవ్ర అనారోగ్యానికి గురైన మాణిక్యాలరావు మృతిచెందాడు. ఏలూరు రూరల్ పోలీసులు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేశారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

మాదేపల్లిలో ఎన్‌రోల్ డ్రైవ్

ఏలూరు రూరల్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు బడిఈడు పిల్లల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని మాదేపల్లి జెడ్పీ పాఠశాల హెచ్‌ఎం సుంకర వెంకటలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఆమె పువ్వుల ఆంజనేయులు, తదితర ఉపాధ్యాయులతో కలిసి గ్రామాల్లో ఎన్‌రోల్ డ్రైవ్ చేపట్టామని పేర్కొన్నారు. గత మూడురోజుల నుంచి మాదేపల్లిలో ఇంటింటికీ వెళ్లి బడి బయటున్న పిల్లలను తరగతి గదులకు రప్పించి హాజరు శాతం పెంచేందుకు కృషి చేస్తున్నట్టు వివరించారు.

సచివాలయాల సేవలతో ప్రజల్లో సంతృప్తి

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- నిడమర్రులో ఉత్సాహంగా గడపగడపకు



సంక్షేమ లబ్ధి బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

నిడమర్రు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థతో అందిస్తున్న సుపరిపాలనపై రాష్ట్ర ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. గురువారం సాయంత్రం నిడమర్రు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. దీంతో ఈ కార్యక్రమం నియోజకవర్గంలో 156వ రోజుకు చేరుకుందని మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుబాబును గ్రామస్తులు, పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ కుల, మత, వర్గాలకు అతీతంగా అర్హులకు సంక్షేమ లబ్ధి అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌కు దక్కుతుందన్నారు. ప్రజాసంక్షేమంకోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ప్రజలు వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో పట్టం కట్టాలని కోరారు. ఈ సందర్భంగా 160 వరకూ గడపల వద్దకు వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడారు. అలాగే వారు చెప్పిన సమస్యలు తక్షణం పరిష్కరించేలా గ్రామ సచివాలయ సిబ్బందికి సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కోడే కాశి, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి , వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గుడిసే జాన్‌బాబు, సర్పంచ్ పాట్నూరి ఉమామహేశ్వరరావు, ఎంపీటీసీ, సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షులు దూసనపూడి సత్యనారాయణ, పుప్పాల మెహర్‌కుమార్, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ పోలిశెట్టి రమేష్, ఉప సర్పంచ్ పోలిశెట్టి మురళి, సచివాలయాల మండల కన్వీనర్ నొడు అచ్యుతరామారావు, వగ్వాల నాని, వగ్వాల శ్రీను, మండ పోలయ్య, పేరిచర్ల రాంబాబు, రుద్ర త్రిమూర్తులు, చలంశెట్టి బాబులు, తడిమింటి వెంకటేష్, పెద్దిరెడ్డి సత్యనారాయణ, కన్నాజి బాలాజీ, కన్నాజి రామకృష్ణ, మండ మురళి, వగ్వాల రాధాకృష్ణ, బుత్తల శ్రీను, తాడి ధనరాజు తదితరులున్నారు.

ప్రతి గడపకూ సంక్షేమ లబ్ధి

ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి



జగన్నాథపురంలో సంక్షేమ లబ్ధి బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదవేగి : దేశంలోని ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. గురువారం పెదవేగి మండలం జగన్నాథపురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ప్రతి ఇంటా ఎమ్మెల్యేకు సాదర స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి ఆశీర్వదించారు. ముందుగా గ్రామ శివారు సెయింట్ లూసీ కాన్వెంట్ నుంచి సర్పంచ్ మాత్రపు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీగా గ్రామానికి తీసుకువచ్చారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మరియతల్లి ఆశీస్సులు పొందారు. అనంతరం ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ప్రతి గడపకూ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, డ్రెయినేజీ వ్యవస్థ మెరుగుపరచాలని, గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన అండర్ గ్రౌండ్ విధానం ఫెయిల్ అయ్యిందని, వివిధ రకాల సమస్యలు అబ్బయ్యచౌదరి దృష్టికి ప్రజలు తీసుకువచ్చారు. వెంటనే సంబంధిత అధికారులను పిలిచి తక్షణం ఈ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ లబ్ధి అందిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో కూడా గెలిపించి సీఎంగా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, ఏఎంసీ చైర్మన్ మేకా లక్ష్మణ్ రావు, ఎంపీపీ తాతా రమ్యకుమార్, మేడికొండ కృష్ణారావు, ఎంపీటీసీ రాచప్రోలు చంద్రరావు, రాచప్రోలు రాజరామ్మోహనరావు, వన్నెకూటి విజయరాజు, రాచప్రోలు హరిబాబు, మండల కన్వీనర్ కేశన సతీష్, వన్నెకూటి అనిల్, వన్నెకూటి అశోక్, తాడేపల్లి అనిల్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవన నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలి

అధికారులకు ఎమ్మెల్యే వాసుబాబు ఆదేశం



వివిధ నిర్మాణాల ప్రగతిపై సమీక్షిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

గణపవరం : గ్రామాలలో ప్రభుత్వ భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని, దీనిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అధికారులను ఆదేశించారు. మండలంలోని వివిధ గ్రామాలలో నిర్మిస్తున్న గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, పాఠశాల అదనపు భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు తదితర భవనాల నిర్మాణ ప్రగతిపై ఎమ్మెల్యే వాసుబాబు గురువారం క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ఎన్ని గ్రామ సచివాలయ భవనాలు పూర్తయ్యాయి, ఎన్ని భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయి అన్న వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆర్‌బీకే, వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాల పనులపై ఆరా తీశారు. నిధుల విడుదలలో ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. మండలంలో 20 గ్రామ సచివాలయాలకు గాను 11 సచివాలయాలు పూర్తయ్యాయని, మిగిలిన 9 సచివాలయ భవనాల నిర్మాణపనులు చివరిదశలో ఉన్నాయని ఎంపీడీవో జ్యోతిర్మయి వివరించారు. అలాగే 7 ఆర్‌బీకే భవనాలు పూర్తికాగా, 13 భవనాల నిర్మాణం 50 శాతం పైగా పూర్తయిందన్నారు. 15 వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాల నిర్మాణపనులు సాగుతున్నాయని తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా భవనాల నిర్మాణం పూర్తిచేసి, ప్రారంభించాలని ఆదేశించారు. గణపవరం ఎంపీపీ అర్ధవరం రాము, పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాస్, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దండు రాము, పార్టీ నాయకులు జంపన శ్రీనివాసరాజు, వడ్డి ఉమ, ముత్యాల రాంబాబు, కోరుపోలు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కోట్లమ్మను దర్శించుకున్న వాసుబాబు

వల్లూరు గ్రామ దేవత శ్రీకోట్లమ్మ జాతర మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారికి గ్రామస్తులు నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గురువారం ఎమ్మెల్యే వాసుబాబు కోట్లమ్మ తల్లిని దర్శించుకుని పూజలు చేశారు. అర్చకులు వాసుబాబుకు ఆశీర్వచనాలు అందజేశారు. ఎంపీపీ అర్ధవరం రాము, వల్లూరు సర్పంచ్ ముచ్చర్ల వేణు, సొసైటీ అధ్యక్షుడు పుల్లేటి నాగరాజు, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దండు రాము, పార్టీ నాయకులు మల్లారెడ్డి చినబాబు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయులు

గణపవరం : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, వారికి వేతనాలు పెంచి ఆదుకోవాలని పంచాయతీ కార్మిక సంఘం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.ఆంజనేయులు కోరారు. గురువారం గణపవరం సీఐటీయూ కార్యాలయంలో జరిగిన మండల పంచాయతీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలు పెరిగాయని, పంచాయతీ కార్మికులపై పనిభారం రెట్టింపైందని అన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ కాలనీలు, వైఎస్సార్ జగనన్న కాలనీలు మినీ గ్రామాలుగా తయారయ్యాయన్నారు. కార్మికులకు పనిభారం పెరిగినా వారికి ఇచ్చే వేతనాలు అరకొరగానే ఉంటున్నాయని, అదికూడా ప్రతి నెలా ఇవ్వడం లేదన్నారు. ఈవిషయంలో ప్రభుత్వం స్పందించాలని కోరారు. పంచాయతీ కార్మికుల జీవోలు అమలుచేయాలని, వారికి కనీస వేతనాలతో పాటు సబ్బులు, ఏకరూప దుస్తులు, చెప్పులు, కొబ్బరి నూనె ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీల కార్మికులు పాల్గొన్నారు.

కంప్యూటర్ శిక్షణ తరగతులు ప్రారంభం



కాశిపాడు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ

గణపవరం : మారుతున్న కాలాన్నిబట్టి ప్రాథమిక పాఠశాల స్థాయినుంచే విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అవసరమని ఆదిశగా కృషిచేస్తున్న బైర్రాజు ఫౌండేషన్ సేవలను విద్యార్థులంతా వినియోగించుకోవాలని ఎంఈవో పుచ్చలశేషు అన్నారు. గణపవరం మండలం కాశిపాడులో బైర్రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ తరగతులు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు 60 మంది విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు ఇచ్చి కంప్యూటర్ అవగాహన, గణిత సమస్యలు సులభంగా సాధించడం, వివిధ కోర్సులలో శిక్షణ ఇచ్చారు. వేసవిలో పిల్లలు తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఈశిక్షణ తరగతులు దోహదపడతాయని సర్పంచ్ కోట నాగేశ్వరరావు, ఎంపీటీసీ జంపన పద్మావతి రమేష్‌రాజు అన్నారు. శిక్షణ తరగతుల కోఆర్డినేటర్‌గా దుర్గాప్రసాద్ వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు టీఎస్‌వీ రంగనాయకులు, మంజుల, ఉపాధ్యాయులు చల్లా కృష్ణ, జి.దుర్గాప్రసాద్, బి.పార్వతి తదితరులు పాల్గొన్నారు.

జీవితంలో గణితానికి అధిక ప్రాధాన్యత



గణితంపై అవగాహన కల్పిస్తున్న రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు కే రామకృష్ణారావు

పెదపాడు : నిత్య జీవితంలో గణితానికి అత్యంత ప్రాముఖ్యత ఉందని విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కుకునూరి సీతారామకృష్ణారావు (రాంబాబు) తెలిపారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా స్థానిక గ్రంథాలయంలో గురువారం విద్యార్థులకు గణితం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీతారామకృష్ణారావు మాట్లాడుతూ నిత్య జీవితంలో గణితంలేకుండా ఏపని చేయడం సాధ్యంకాదన్నారు. అందువల్ల ప్రతిఒక్కరూ గణితం నేర్చుకోవాలన్నారు. ఒక వస్తువు కొనాలన్నా అమ్మాలన్నా, ఒక వస్తువు రవాణా చేయాలన్నా, తినాలన్నా, ఏ పనిచేసినా గణితంతో ముడిపడి ఉంటుందన్నారు. గణితం అంటే విద్యార్థులకు భయం ఉంటుందని, కానీ గణితం నేర్చుకోవడం చాలా సులభమని వివరించారు. అనంతరం డ్రాయింగ్‌పై శిక్షణ అందించారు. కార్యక్రమంలో గ్రంథపాలకుడు రాంబాబు, శ్రీకృష్ణ గురుకులం ఉపాధ్యాయుడు ఎస్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



వడదెబ్బపై అవగాహన ప్రదర్శన చేస్తున్న గణపవరం పీహెచ్‌సీ సిబ్బంది

గణపవరం : పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా ఎవరూ బయటకు వెళ్లవద్దని, తప్పనిసరి పరిస్థితులలో బయటకు వెళ్లేవారు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని గణపవరం పీహెచ్‌సీ వైద్యాధికారి పులపర్తి సంతోష్ అన్నారు. గురువారం గణపవరం పీహెచ్‌సి సిబ్బంది, వేసవి ప్రభావం, ఎండలతీవ్రత, వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సంతోష్ మాట్లాడుతూ ఎండలో బయటకు వెళ్లేవారు తప్పనిసరిగా తమ వెంట ఓఆర్ఎస్ ప్యాకెట్లు తీసుకెళ్లాలని అన్నారు. అన్ని గ్రామ సచివాలయాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటున్న కారణంగా బాలింతలు, గర్భిణులు, వృద్ధులు, చిన్న పిల్లలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు, ప్రయాణికులకు, ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వేడిగాలులు వీస్తున్నందును ఎండలో బయటకు వెళ్లరాదని, తప్పనిసరి పరిస్థితులలో వెళ్లాల్సివస్తే తలపై తలపాగా, టోపీ, గొడుగు ధరించాలని, లూజు కాటన్‌దుస్తులు ధరించాలని, తరచూ నీరు, మజ్జిగ తాగాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో జాలాది విల్సన్, ఆరోగ్య సహాయకుడు యోహాన్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు గాలాయగూడెంలో గడపగడపకు మన ప్రభుత్వం

దెందులూరు: గాలాయగూడెం పంచాయతీలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని అన్నారు. గ్రామ సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబటి లక్ష్మణరావు, సొసైటీ చైర్మన్ తోట అచ్చియ్య ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి గడపగడపకూ మన ప్రభుత్వంలో పాల్గొంటారని తెలిపారు. అలాగే ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఈ కార్యక్రమానికి హాజరుకావాలన్నారు.

ఘనంగా ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం

దెందులూరు: కొవ్వలి యాదవ నగర్‌లో ఆంజనేయ స్వామి ఆలయ వార్షిక వేడుకలు గురువారం నిర్వహించారు. ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ స్వామి వారికి విశిష్ట అలంకరణ, పూజలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, దెందులూరు జడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, కొవ్వలి ఎంపీటీసీ గొరిపర్తి వరలక్ష్మి రంగారావులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నేడు కొవ్వలిలో ఎమ్మెల్యే పర్యటన

కొవ్వలి గ్రామంలో ఆంజనేయస్వామివారి ఆలయానికి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి విచ్చేస్తారని ఎంపీటీసీ గొరిపర్తి వరలక్ష్మి రంగారావు తెలిపారు.

'జగనన్నకు చెబుదాం'తో ప్రజలకు మేలు



పెదవేగి మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహిస్తున్న ఎంపీడీఓ

పెదవేగి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంతో ప్రజలకు మేలు చేకూరనుందని ఎంపీడీవో జీఆర్ మనోజ్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం కార్యాలయ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి సోమవారం నిర్వహించే స్పందనలో కొన్ని సమస్యలు పరిష్కారం కాకపోవడంతో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ఇందులో వచ్చే సమస్యలను సంబంధిత శాఖలకు పంపించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆయన చెప్పారు. మండల పరిషత్ కార్యాలయ పరిపాలన అధికారి కె.విక్టర్ జాన్సన్, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తి అరెస్ట్

ఉంగుటూరు : నీలాద్రిపురంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ ఆధ్వర్యంలో గురువారం దాడులు నిర్వహించారు. సీఐ సుబ్రహ్మణ్యం, ఎస్సై సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దాడుల్లో సీహెచ్‌ఎస్‌వీ కొండలరావు అనే వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 2 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు, సీతారాం, కృష్ణారెడ్డి, కానిస్టేబుల్ మూర్తి, నీలాద్రిపురం, జీఎం ఎస్‌కే సునీతారాణి పాల్గొన్నారు.

ఉత్సాహంగా బడిబాట



కాగుపాడులో బడిబాట ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



పోలసానిపల్లిలో బడిబాట నిర్వహిస్తున్న హెచ్‌ఎం కె.తులసి

భీమడోలు : బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు గ్రామాల్లో బడిబాట కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. ఐదేళ్లు నిండిన చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరుతూ ఉపాధ్యాయ బృందం ఇంటింటికి వెళ్లి ప్రజలను కోరుతున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే లబ్ధితో పాటు పథకాలు, నాడు నేడు పథకంలో నూతన భవనాలు తదితర అంశాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ ఉపాధ్యాయులు ముందుకు సాగుతున్నారు. పోలసానిపల్లి నెం.1 పాఠశాల హెచ్‌ఎం కె.తులసి ఆధ్వర్యంలో సిబ్బంది గురువారం ఇంటింటికీ వెళ్లి చిన్నారుల పేర్లు నమోదు చేసుకుంటున్నారు.

ఉంగుటూరు : మండలంలోని కాగుపాడు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఐదోవ తరగతి పాసైన విద్యార్థులను ఆరవ తరగతిలో చేర్చుకొనుటకు ఇంటింటికీ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శీతాల సత్యనారాయణ, కళ్యాణ్ కుమార్, జయవర్ధన్, నాగు, సురేష్ పాల్గొన్నారు. బడి ఈడు పిల్లలు అందరూ బడిలో ఉండాలి అని నినాదాలు చేశారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

పెదవేగి : అన్ని వర్గాల వారికి సమన్యాయం చేసేందుకు తుది శ్వాసవరకు పోరాడిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మెండెం సంతోష్‌కుమార్ అన్నారు. పెదవేగి మండలం వేగివాడ గ్రామంలోని ఎమ్మార్సీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేయనున్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేత పాకలపాటి ఫిలిప్, యువజన సంఘ నాయకులు ప్రసాద్, యేసేబు,డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల స్థాయి సమావేశం

భీమడోలు : స్థానిక ఎంపీపీ సమావేశ మందిరంలో స్పందన ఫిర్యాదులు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై శుక్రవారం మండల స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సీహెచ్ పద్మావతి గురువారం ప్రకటనలో తెలిపారు. మండల ప్రత్యేకాధికారి ఏపీఆర్ గంగాధరరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులంతా విధిగా హాజరు కావాలన్నారు.

ఉపాధి కూలి రూ.600 ఇవ్వాలి

ఏలూరు రూరల్: ఉపాది హామీ పథకం కూలీలకు కనీస వసతులు కల్పించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాదేపల్లి శివారు తమ్మిలేరులో పనిచేస్తున్న ఉపాధి కూలీలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. కూలీలకు 200 రోజుల పనిదినాలు, రూ.600 కనీస వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు.

కార్మికునికి ఇన్సూరెన్స్ చెక్ అందజేత

చింతలపూడి : ప్రమాదవశాత్తూ తీవ్రంగా గాయపడిన ఆయిల్‌పామ్ కార్మికునికి సీతానగరం గోద్రేజ్ ఆయిల్‌పాం ఫ్యాక్టరీ యాజమాన్యం రూ.5 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును గురువారం అందజేశారు. మండలంలోని రేచర్ల గ్రామానికి చెందిన జరబలా సర్వేశ్వరరావు ఆయిల్‌పామ్ గెలలు నరకడానికి వెళ్లి ప్రమాదవశాత్తూ గాయపడి నడవలేని పరిస్థితుల్లో ఉన్నాడు. ఫ్యాక్టరీ తరపున సర్వేశ్వర్రావుకు చేసిన ఇన్సూరెన్స్ మంజూరు అవ్వడంతో సీఈఓ సౌగత్ నియోగి ఆదేశాల మేరకు డీజీఎం నాగ ప్రవీణ్, స్వీటీలు, సర్పంచ్ శివరామకృష్ణ, మాజీ సర్పంచ్ సుబ్బారావు సమక్షంలో ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు.

21న ఏఎంసీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

దెందులూరు : ఈనెల 21న దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం చేయనుంది. ఏపీ మార్కెటింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి 20 మందితో కూడిన దెందులూరు ఏఎంసీ పాలకవర్గాన్ని నియమిస్తూ లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేశారు. ఈ కమిటీ ఒక సంవత్సరం పాటు అధికారంలో ఉంటుంది. చైర్మన్‌గా అప్పన కనకదుర్గా ప్రసాద్, వైస్ చైర్మన్‌గా కాటి సుధాకర్, మెంబర్లుగా కంబంపాటి సుబ్రహ్మణ్యేశ్వరరావు, కొసరాజు రత్నకుమారి, దేవల రాజశేఖరరావు, నాగులపల్లి రంగారావు, పామర్తి నాగజ్యోతి, తోట హేమలత, బోడవరపు నళిని కుమారి, పులిపాటి శ్యామలాదేవి, కొండే జోజిలత, ఆవాల లీలావతి, కట్నేని తులసిరామ్, పసుపులేటి రాజేష్, పెదపాడు కోఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్, జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ ఆఫీసర్, వ్యవసాయ శాఖ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్, గోపన్నపాలెం సర్పంచ్‌లను నూతన పాలక వర్గంగా నియమించారు. దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఆధ్వర్యంలో జరగనున్న ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి పినిపే విశ్వరూప్, దేవదాయ శాఖామంత్రి కొట్టు సత్యనారాయణ, హోం శాఖామంత్రి తానేటి వనిత, పౌరసరఫరాల శాఖామంత్రి కారుమూరి నాగేశ్వరరావు, జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు, సమాచార శాఖామంత్రి చెల్లుబోయిన గోపాలకృష్ణ, ఏపీ ఆయిల్‌ఫెడ్ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు.